**పుట : 11-12, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మంచి మనిషి

చోళ దేశాన్ని, సింహకేతుడు అనే రాజు పాలించేవాడు. ఆ రాజుకి అధికార గర్వం ఎక్కువ. అలా అనీ ఆ రాజు చెడ్డవాడు మాత్రం కాదు.

సింహకేతుడి దగ్గర పనిచేసే అధికారులు కానీ, మిగతా ప్రజలు కానీ, సింహకేతుడి ఎదుట నోరు విప్పి మాట్లాడటానికే భయపడిపోయేవారు.

ఒకసారి సింహకేతుడు సభ తీర్చి వుండగా అనేక విషయాలు చర్చలోకి వచ్చాయి! ఉండి - ఉండీ సింహకేతుడు ''నిజమాలోచిస్తే, ఎప్పటికీ మీరంతా, నా సేవకులే కదా?'' అన్నాడు గర్వంగా.

ఆ మాటకి సభలోని వారెవ్వరూ పదురు చప్పలేక ''ఆవును, మహా ప్రభూ!'' అంటూ తలలూపారు.

కానీ, సింహకేతుడి గర్వము సంగతి తెలిసిన ఒక వృద్ధుడు, 'ఇదే సమయము - ఈతడి గర్వమణచడానికి!' అని మనసులో అనుకుని, మెల్లగా చేతికర్రని ఆధారంగా పట్టుకుని రాజు దగ్గరకు నడచి వెళ్ళాడు. సభంతా నిశ్శబ్దంగా వుంది!

అప్పుడు ఆ వృద్ధుడు, సింహకేతుడ్ని వుద్దేశించి యిలా అన్నాడు. ''మహారాజా! ... తమరు అన్న మాటలో పూర్తి సత్యం లేదని మనవి చేయడానికి నిరూపిస్తే, నీకు మూడు వందల ఆవుల్ని దానం యిస్తాను. కానిపక్షంలో నిన్ను వధిస్తాను!'' అన్నాడు.

అప్పటికీ ఆ వృద్ధుడు, అదే చిరునవ్వుతో ''చిత్తం, అలాగే మహారాజా!'' అన్నాడు.

తర్వాత, సభ ముగిసింది.